చెప్పడం ముగించి రఘునాథరావు సోఫాలో వెనక్కి వాలి కూర్చున్నాడు

లాయర్ కామేశ్వరరావు కాగితాలు మడతపెట్ట బోయాడు అది చూసి రఘునాథరావు-




ఒక్కసారి చదవరా లాయరూ! అనడిగాడు ఏం సరిగ్గా రాయలేదని అనుమానమా? నవ్వాడు

లేదు! సరిగ్గా రాయకపోతే వూరుకుంటానా? నీమీద కేసుపెట్టనూ! వినాలని వుందిగానీ, ఒకసారి చదవరా అన్నాడు రఘునాథరావు! కామేశ్వరరావు నవ్వేసి-

సరే విను చదవడం మొదలెట్టాడు!

నేను అంటే రఘునాథరావు వ్రాసుకొన్న వీలునామా!

నా యావదాస్తి - నా నలుగురు కొడుకులకు సమానంగా పంచడమైనది ఈ నగరంలో వున్న నాలుగు మేడలు నా నలుగురుకొడుకులూ తీసుకోవాలి పదిలక్షలఖరీదు చేసే ద్రాక్షతోటను నలుగురూ సూనంగా తీసుకోవాలి నాకు వివిధ కంపెనీల్లో వున్న షేర్లని-నలుగురికి సమానంగా పంచడమైనది!

కానీ ఒక్క షరతు

నేను చనిపోయిన తర్వాత - నా శవాన్ని ఊరేగింపుగా శ్మశానానికి తీసుకెళ్లాలి! దారి పొడుగూనా వేలకొద్ది నాణేలు- పువ్వులవాన కురవాలి! మిలిటరి బ్యాండుతో -కర్పూర నీరాజనాలతో- మహావైభవంగా - నా నలుగురు కొడుకులు నా శవాన్ని మోస్తూ శ్మశానానికి తీసుకెళ్లాలి వెయ్యి గంధపు చెక్కలతో- అయిదువందల కిలోల గోనేతితో నా శవాన్ని కాల్చాలి! పదమూడవరోజు వరకూ అడిగిన వాడికి లేదనకుండా అన్నదానం చెయ్యాలి

ఈ విధంగా నా అంత్యక్రియలు జరిగితేనే నా

నలుగురు కొడుకులు పైన చెప్పబడిన నా ఆస్తిని అనుభవించడానికి అర్హులవుతారు నా కొడుకులు ఆ విధంగా చెయ్యనట్లయితే నా ఆస్తి మొత్తం అంటే సుమారు యాభై లక్షలు ఈ దేశంలోని ప్రముఖ శరణాలయాలకు చెందుతుంది

# వీలునామా

## సుశీలాదేవి



దీనికి ప్రత్యక్ష సాక్షి నా ప్రియ స్నేహితుడు లాయరు అయిన కామేశ్వరరావు

చ దవడం ముగించాడు లాయరు

ఒయ్యా! నా జీవిత కాలంలో ఎన్నో రకాల విల్లులు రాశ ను కానీ ఇటువంటి విచిత్రమైన విల్లు నా ఒం ఎప్పుడూ రాయలేదురా! అన్నాడు!

విచిత్రం కాదురా! నా కోరిక ఇది

కొడుకులందరికి నువ్వంటే ప్రాణం! నువ్విటువంటి విల్లు రాయనక్కర్లేదు వాళ్ళు ఇంతకంటే వైభవంగా నీ అంత్యక్రియలు జరిపిస్తారు అన్నాడు!

అవునురా! నువ్వన్నట్లు నా కొడుకులకు నేనంటే చాలా ప్రేమ! కానీ ఏక్షణాన ఎవరి మనస్సు ఎలా మారుతుందో చెప్పలేం కదా! ఎందుకైనా మంచిదని వ్రాయించాను!

ఇప్పుడంత అవసరం ఏమొచ్చింది?

ఈ మధ్య నాకు ఒంట్లో బాగా వుండటం లేదు! తరుచూ జ్వరం వస్తోంది! ఏక్షణాన నయినా చావు ముంచుకురావచ్చు అన్నాడు రఘునాదరావు ఎటో చూస్తూ!

చ! ఏం మాటల్రా అవి! కాస్త జ్వరానికి తల

కొప్పికి భయపడితే ఎలారా!

భయపడటం లేదు! కాని నాకే ఎందుకో అన్పిస్తోంది త్వరలోనే నా ఈ జీవితం ముగియబోతోందని- దానికి నేనేం విచారించడం లేదురా పరిపూర్ణమైన జీవితాన్ని అనుభవించాను ప్రయోజకులైన కొడుకులు కలిగారు ఇంకేం కావాలి? ఒరేయ్ లాయరూ! నువ్వు మాత్రం నీకు తీరిక దొరికినప్పుడల్లా వచ్చి వెడుతూ వుండరా అన్నాడు

అలాగే రా! నువ్వు దిగులు పడకు

ఓదార్చ బోయాడు స్నేహితుడిని

దిగుల్లేదని చెప్పాగా! ఇన్నాళ్ళూ నా జీవితాన్ని ఎంత వైభవంగా గడిపానో - చనిపోయాక కూడా నా పరలోక యాత్ర అంత వైభవంగా జరగాలన్నదే నా ఆశ ఎలాగూ చచ్చాడుగదా ఇంక ఖర్చెందుకులే అని నా కొడుకులు పిసినారితనం చూపించవచ్చు అందుకే ముందు జాగ్రత్త- అంటూ నవ్వాడు

ఆనవ్వులో దిగులూ - బాధ కనబడలేదు జీవితాన్ని కాచి వడబోసిన వేదాంతి నవ్వులా వుంది

నౌకరు తెచ్చిన కాఫీ త్రాగాడు కామేశ్వరరావు! కప్పులు తీసుకెడుతూ -

బాబుగారూ! ఈ రోజు చల్లగావుంది అమ్మగారు మిమ్మల్ని వాకింగ్‌కి వెళ్ళొద్దన్నారయ్యా అని చెప్పాడు నౌకరు

అమ్మగారు అంటే పెద్దకోడలు కమల

చూశావా రఘూ! కోడళ్ళకు కూడా నువ్వంటే ఎంత అభిమానమో! నీది ఒట్టి భయమే అన్నాడు లాయరు

మంచిదే కదా

నువ్వెలాగైనా చాలా అదృష్టవంతుడివి రఘూ

రఘునాదరావు ఆ మాటకు నవ్వాడు

ఇదే మాటని ఎన్నో వందలమంది ఎన్నో వందల సార్లు- అన్నారు తనతో మొదట్లో వింటోంటే గర్వంగా వుండేది కానీ - తర్వాత అది అలవాటయిపోయింది

# వీలునామా

కాని ఈ రోజు తన స్నేహితుని నోట ఆ మాట రావడం అందులోనూ విల్లు రాశాక ఎందుకో ఆనందాన్ని కలిగించింది

వెళ్ళొస్తాను రఘూ! కొద్ది క్షణాల తర్వాత కామేశ్వరరావు వెళ్ళిపోయాడు

రఘునాదరావు పరుపు మీద వెనక్కి వాలి కూర్చున్నాడు

స్వయంకృషికి - అదృష్టం తోడయి తనింత వాడయ్యాడు అతి సామాన్యుడు- అసామాన్యుడయ్యాడు తన జీవితంలో పచ్చడి మెతుకులతో పాటు- పరమాన్నమూ తిన్నాడు అష్టకష్టాలతో పాటు - అష్టైశ్వర్యాలూ అనుభవించాడు

తన ఇహలోక జీవితం మహావైభవోపేతంగా సాగింది పరలోక యాత్ర కూడా వైభవంగా సాగాలన్నదే తన కోరిక అందుకే ఈ వీలునామా


తన కొడుకులు తను కోరుకున్న విధంగా జరిపిస్తారు

ఆ నమ్మకం తనకుంది

ఒక వేళ చివరిక్షణాల్లో ఏదైనా కొరత జరిగినా స్నేహానికి ప్రాణం ఇచ్చే లాయరు కామేశ్వరరావు -వూరుకోడు ఇక ఆ విషయంలో తను నిశ్చింతగా వుండొచ్చు! అనుకున్నాడు!

ఆయన కళ్ళముందు మహా వైభవోపేతంగా సాగుతున్న తన అంత్యక్రియ దృశ్యం కదలాడింది జనసందోహం బాణాసంచా చప్పుళ్ళు వీనులవిందు చేస్తున్నాయి! కెమెరాలు క్లిక్ మంటున్నాయి! పేపర్లు కీర్తిస్తున్నాయి సంతాప సభలు- విషాద గానాలు పదమూడురోజులు అవిరామంగా అన్నదానం జరుగుతోంది

కొన్ని వేల మందితో- తనపై పూలవర్షం కురుస్తూండగా రాజవీదుల్లో వూరేగింపు - గంధపు చెక్కలతో దహన సంస్కారం




ఎవరిదయ్యా ఈ అంతిమ యాత్ర

ప్రతిచోటా ఇదే ప్రశ్న!

ఏనుగు చచ్చినా- బ్రతికినా వెయ్యే అన్నట్లు రఘునాదరావుగారు చనిపోయి కూడా మా మనస్సుల్లో శాశ్వతంగా వుండిపోయారు ఏం వైభవం

ఎక్కడ చూసినా ఇదే మాటలు రఘునాదరావు మనస్సుకున్న చెవులు ఆ శబ్దాల్ని ఆనందంగా వింటున్నాయి!

పరవశంగా కళ్ళుమూసుకున్నాడాయన!

* * *

నాలుగు రోజులు గడిచాయి!

ఆరోజు ఉదయంనుండి రఘునాదరావుకు జ్వరం పూర్తిగా తగ్గిపోవడంతో ఒంట్లో చాలా తేలిగ్గా వున్నట్లన్పించింది

ఈ మధ్య ఒంట్లో బాగుండక వాకింగ్‌కి వెళ్ళడం లేదు ఇది వరకు రోజూ ఉదయం - సాయంత్రం వెళ్ళేవాడు

మళ్ళీ ఈరోజు వెళ్ళాలన్పించింది

కోడళ్ళకు చెప్తే వద్దంటారని తనే నాలుగు దాటాక- వాకింగ్ స్టిక్ పుచ్చుకుని మెల్లగా తన గదిలోనుండి బయటికి వచ్చాడు

హాల్లో ఎవ్వరూ లేరు

గబగబా వరండా దాటి మెట్లు దిగి గేటుతీసుకుని బయటికి వచ్చాడు

రోడ్డు మీద నడుస్తున్నాడు

అది వేసవి కాలపు సాయంకాలం - చల్లని గాలి శరీరాన్ని తాకుతోంటే - హాయిగా వుంది

చాలారోజుల తర్వాత నడుస్తోంటే శరీరం ఎంతో తేలికవుతున్నట్లుగా వుంది

తను ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా వుంటాడు కోటీశ్వరుడయినా తనకు ఒక చెడ్డ అలవాటు లేదు సిగరెట్టు- వక్కపొడి అలవాటు కూడా లేదు

అందరూ ఆశ్చర్యపడేవారు

అలవాట్లు వ్యసనాలయితే మనిషిని నాశనం చేస్తాయి! అది తనకు తెలుసు అందుకే వాటికి దూరంగా వున్నాడు ఆహారం కూడా పరిమితంగానే తీసుకునేవాడు

ఈ మధ్య తన శరీరం కొద్దిగా లావయింది డాక్టరు ఆహారాన్ని తగ్గించడంతో పాటు శరీరానికి వ్యాయామం కూడా అవసరమన్నాడు అన్నిటికంటే మంచి ఎక్సర్‌సైజ్ నడక

నేలమీద కాలుపెట్టే అవసరం లేదు తనకు కార్లలో - విమానాల్లో తిరుగుతూ పాలరాతి మేడల్లో పట్టుతివాచీలపై రెండడుగులు మాత్రం వేసే తనకు రెండుమైళ్ళు నడవాలంటే మొదట్లో చాలా కష్టంగా వుండేది

నెలరోజులయ్యేసరికి - నడక అలవాటయి ఏపూటయినా వాకింగ్‌కి వెళ్ళకపోతే తోచకుండా వుండేది

ఈమధ్య వారం రోజులు ఒంట్లో బాగుండక నడక మానేసరికి పిచ్చెక్కినట్లుగా వుంది

ఈ రోజు ఇలా నడుస్తోంటే ఎంతో హాయిగా ప్రాణం లేచొస్తోంది

ఇవ్వాళ ఎక్కువదూరం నడవాలి.

ఎక్కువ అనుభూతిని పొందాలి. అనుకుంటూ రఘునాదరావు హుషారుగా నడవసాగాడు.

పరిసరాలు పట్టించుకోకుండా వాకింగ్‌స్టిక్ వూపుకుంటూ వుత్సాహంగా నడుస్తున్నాడు.

వీదులు దాటుకుంటూ వూరిచివరకు నిర్జన ప్రదేశంలోకి వచ్చాడు!

ఇంకా ఇంకా ముందుకు వెళ్ళాడు.

చుట్టూ కొండలు- పొదలు

ఆయాసంతో ఒక చిన్న రాతి మీద కూర్చున్నాడు.

దూరంగా కొండల వెనక సూర్యుడు అస్తమిస్తున్నాడు సంధ్యాకాలపు ఎర్రనికాంతులు ఆకాశాన్ని రాగరంజితం చేస్తున్నాయి పక్షుల గుంపొకటి వరసలుకట్టి ఆకాశంలో వేగంగా వెడుతున్నాయి

చెయ్యితిరిగిన చిత్రకారుడు గీసిన అద్భుత చిత్రంలావుంది ఆకాశం

చుట్టుపక్కల చెట్లపైన -పక్షులు గూళ్ళకు చేరుకున్నట్టున్నాయి విపరీతంగా రొద చేస్తున్నాయి

సంధ్యాకాలపు ఆ వాతావరణం రఘునాదరావుని ఆహ్లాదపరచింది

పది నిముషాలు గడిచాయి మెల్లమెల్లగా చీకటి వ్యాపిస్తోంది

ఇక లేచి తిరుగుదారిపడితే త్వరగా ఇంటికి చేరుకోవచ్చు అనుకుంటూ లేచి తిరిగి ఇంటికి నడకసాగించాడు

పది అడుగులు వేసేసరికి హఠాత్తుగా గుండెల్లో వేయి గునపాలతో పొడిచినట్టయింది గబుక్కున వాకింగ్ స్టిక్ వదిలేసి గుండె పట్టుకున్నాడు ఎప్పుడో సంవత్సరం క్రితం కొద్దిగా గుండెనొప్పి వచ్చింది అది రెండు సెకన్లు మాత్రమే వుంది అప్పుడు ఎంతో కంగారు పడిపోయాడు డాక్టరు మందు రాసిచ్చాడు తగ్గి పోయింది! తను పూర్తి ఆరోగ్యవంతుడయ్యాడు

మళ్ళీ ఎప్పుడూ రాలేదు

కానీ ఇన్నాళ్ళకు తిరిగి

అబ్బా!

అడుగుదీసి అడుగు వేయలేకపోయాడు

ఒళ్ళంతా చెమటలు పట్టసాగాయి

విపరీతంగా దాహం వేస్తోంది

నిలబడ లేకుండా వున్నాడు చుట్టూ నిర్జన ప్రదేశం

ఎక్కడో దూరంగా లైట్లు మినుకు మినుకు మంటున్నాయి

వూరికి దూరంగా వచ్చేశాడు- ఇప్పుడు తన దగ్గరకు ఎవరొస్తారు! ఎవరాదుకుంటారు? గుక్కెడు మంచినీళ్ళిస్తే బాగుండును ఎవరైనా

రఘునాదరావు గుండె పట్టుకుని కూలబడి పోయాడు నొప్పి అంతకంతకు ఎక్కువవుతోంది

భగవంతుడా ఏమిటిది? త్వరగా తగ్గేట్టు చెయ్యి నన్నెందుకిలా పరీక్షిస్తున్నావ్! నేనేం పాపం చేశాను? అంటూ ప్రార్థించసాగాడు

కానీ భగవంతుడు అతని ప్రార్థనలు వినలేదు నొప్పి తగ్గలేదు ఇంకా- ఇంకా ఎక్కువవుతోంది ఒళ్ళు చల్ల బడిపోతోంది కళ్ళు తిరుగుతున్నాయి అయిదు నిముషాల తర్వాత - అలాగే నేల మీద వాలిపోయాడు

నొప్పితో గిల గిల లాడు డు క్షణంసేపు మృత్యు బాదతో విలవిలలాడింది అతని శరీరం కొన్ని క్షణాల తర్వాత నిశ్చేతనమైపోయింది ఆ నిర్జన ప్రదేశంలో

చీకట్లు కమ్ముతున్న వేళ-- కోటీశ్వరుడు రఘునాదరావు మృత్యు దేవత ఒడిలో హాయిగా నిద్రపోతున్నాడు!

తన అంతిమక్రియలు ఎంతో వైభవంగా జరగాలని కోరుకుంటూ విల్లు కూడా రాసిన రఘునాధరావు శవాన్ని - మరో కొద్దిగంటల్లో నక్కలు -కుక్కలూ- రాబందులూ- తమకు ఆహారంగా మార్చుకున్నా ఏం ఆశ్చర్యపడనక్కర్లేదు

విది చేతలు వింతకదా

* * *

రాత్రి గడిచి పోతోంది రఘునాదరావు ఎంతకి ఇంటికి రాకపోయే సరికి అతని కొడుకులు - కోడళ్ళు ఆశ్చర్య పోసాగారు

వాకింగ్‌కి వెడితే ఇంట్లో ఎవరికైనా చెప్తాడు చెప్పకుండా వెళ్ళడు- కాబట్టి వాకింగ్‌కి వెళ్ళలేదు

ఏదైనా ఆఫీసువ్యవహారంలో- హఠాత్తుగా ఎక్కడనుండయినా ఫోను వస్తే అలా వున్నపాటున బయలుదేరి వెళ్ళడం అలవాటు

బహుశ అటువంటి అర్జంటు ఫోను ఏదయినా వచ్చివుంటుంది

రేపొపాటికన్నా రాకపోడు అనుకుంటూ ఆయన రాకకోసం ఎదురు చూస్తున్నారు! □

# వ్యక్తిగతం



ప్రఖ్యాత కర్నాటక సంగీత విద్వాంసుడు, వేణుగాన కళా పారంగతుడు శ్రీ టి. ఆర్. మహాలింగం (59) మే 31న మదరాసు సమీపంలోని అంబత్తూరులో గుండె పోటుతో మరణించారు. తమిళనాడు లోని తిరువిడై మరూర్‌లో జన్మించిన ఈయన అయిదేళ్ళ వయసులోనే మురళి వాయించటం ప్రారంబించారు ఎడేళ్ళ ప్రాయంలో మదరాసులో జరిగిన త్యాగరాజ సంగీతోత్సవాలలో వేణుగాన కచేరి చేసి శ్రోతలని ఆనందాశ్చర్యాలలో ముంచెత్తారు మరో రెండేళ్ళకే ఆయన మహావిద్వాంసులైన టి చౌడయ్య రాజమాణిక్య పిళ్ళై టి ఎస్ మణి అయ్యర్‌ల స్థాయినందుకున్నారు అనతి కాలంలో ఈ దేశంలోని వివిద ప్రాంతాలలో వేణుగాన కచేరిలు చేసి శ్రోతలని మంత్ర ముగ్ధుల్ని చేశారు అనంతరం విదేశాలలో కూడా కచేరిలు చేసారు ఒక అమెరికన్ యువతిని వివాహమాడి అమెరికాలోని కెంటకిలో స్థిరపడ్డారు అయినా స్వదేశానికి తరచు వస్తూనే ఉన్నారు వీరికి సంతానం లేదు ఈయనకి గతంలో పద్మశ్రీ లబించింది ఈ ఏడాది ప్రారంబంలో పద్మ భూషణ్ అవార్డు ప్రకటింపబడింది కాని వ్యక్తిగత కారణాల వల్ల తాము దానిని స్వీకరించటం లేదని ఆయన అన్నారు సంగీతం తదితర కళలపై ఆయన అనేక గ్రందాలు రచించారు చివరిసారిగా ఆయన గత డిసెంబరులో మదరాసులోని కృష్ణ గాన సబలో కచేరి చేసి శ్రోతలని తమ వేణుగానలహరిలో ముంచెత్తారు □



సుప్రసిద్ధ కన్నడ సాహిత్య వేత్త, జ్ఞాన పీఠం అవార్డు గ్రహీత డా. మాస్తి వెంకటేశ అయ్యంగార్ (96) జూన్ 6న బెంగుళూరులో అస్తమించారు. మాతృ భాష తమిళం అయినా కన్నడ భాషలో శతాధిక రచనలు చేసి ఆ సాహిత్యాన్ని సుసంపన్నం చేసారీయన. 1956లో ఈయన రచించిన 'చిక్క వీర రాజేంద్రన్' నవలకి 1983లో జ్ఞాన పీఠం అవార్డు లభించింది. ఈయనకి 'శ్రీనివాస్' అనే కలం పేరు కూడా ఉన్నది. డా మాస్తి 1891లో కోలార్ జిల్లాలోని మాస్తి సమీపంలో గల హొగెనహళ్ళిలో జన్మించారు శివరామ పట్నం మైసూరు బెంగుళూరు మదరాసులలో చదివి ఆంగ్లంలో ఎం ఎ డిగ్రిని తీసుకున్నారు 1914లో మైసూరు సివిల్ సర్వీస్‌లో చేరి 1944 లో రాజినామా చేశారు తమ 70 సంవత్సరాల సాహిత్య సేవలో ఈయన తరచి చూడని సాహితీ ప్రక్రియ లేదు కన్నడ కదారచన ఈయన చేతిలో కొత్త పుంతలు తొక్కింది మాస్తి కన్నడ ఆస్తిగా కీర్తింపబడ్డారు కన్నడ సాహిత్యంలో జ్ఞాన పీఠం అవార్డుని అందుకున్న వారిలో ఈయన నాలుగవవారు కన్నడం మాతృబాషకాని కన్నడ సాహిత్య వేత్తలలో రెండవ వారు మరాఠి మాతృబాషగా కల డా బి ఆర్ బెంద్రెకి అంతకు ముందు ఈ అవార్డు లబించింది డా మాస్తి ఆంగ్లంలో కూడా అనేక రచనలు చేసారు 1944లో ఈయన జీవన అనే సాహిత్య మాసపత్రికని ప్రారంబించి యువ రచయితలకి అవకాశం కల్పించారు కేంద్ర సాహిత్య అకాడెమి పురస్కారాన్ని అందుకున్నారు 1929 లోనే బెల్గాంలో కన్నడ సాహిత్య పరిషత్ 15వ వార్షికోత్సవానికి అద్యక్షత వహించారు □